తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

గురువారం 15 జనవరి 2026 | పేజీలు : 8

## గ్రామపంచాయతీ హరితహారం చెట్లను తొలగించడం ఎంతవరకు సమంజసం

### ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సంస్థాన్ నారాయణ పురం జనవరి 14 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిపి తో తొలగించడం జరిగింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగోని మల్లేష్ గౌడ్ మరియు రెండవ వార్డు సభ్యులు బాలగోని మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంగరెక్క యాదయ్య, ఐఎన్టియూసి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గత ప్రభుత్వాలు హరితహారం పేరుతో మొక్కలను రోడ్డుకు ఇరువైపులా పెట్టి ఉపాధి హామీ కూలీల ద్వారా వాటి సంరక్షణకు కూలీలకు డబ్బు చెల్లించడం జరిగిందని, వాటి నర్సరీ యాజమాన్యాలకు వీటి ద్వారా డబ్బుల చెల్లించడం జరిగిందని, 10 సంవత్సరాల ఈ చెట్లను తొలగించడం ద్వారా ఈ ప్రభుత్వ ధనం అంతా దుర్వినియోగం అయ్యిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది వేసవికాలం కాబట్టి చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని దీనికి వ్యతిరేకంగా ఉన్న చెట్లను తొలగించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు దీనిపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారి కోరారు.

# ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



వార్తా లోపలి పేజీలో

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి: సీఐ మన్మధకుమార్



**చౌటుప్పల్ జనవరి 13 (జనంసాక్షి):** ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని సీఐ జీ. మన్మధకుమార్ అన్నారు. రోడ్ సేఫ్టీ 'అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పంతంగి గ్రామంలో గ్రామస్తులతో కలిసి విలేజ్ లెవెల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి పోలీసులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను నిబద్ధతతో పాటించాలని కోరారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అతివేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎస్. కృష్ణ మాల్, కె. ఉపేందర్ రెడ్డి, బి. అజయ్ భార్గవ్, పెట్రో మొబైల్-1 సిబ్బంది నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి



**తిరుమలగిరి (సాగర్) జనవరి 14 ,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన , గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి హాజరై ,స్వామివారికి తలంబ్రాలు సమర్పించారు . సీతారామచంద్రస్వామి ఆలయ పూజారి మురళీధరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ నాగిరెడ్డి కమిటీ తరపున ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని , అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తిరుమలగిరి సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శాగం పెద్దిరెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ ,శాగం రాఘవరెడ్డి ,జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ , తేలపోలు శేఖర్ , సోమిరెడ్డి ,నల్లబోతు సైదులు, రాపోలు సోమయ్య ,శాగం అంజిరెడ్డి, జ్వాల నరసింహారావు, నేతి శంకరయ్య ,షేక్ రహీం ,అనుముల అంజి, భక్తులు తదితరులు ఉన్నారు.

# పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యం

○భట్టి విక్రమార్క రాసిన లేఖలతో గృహజ్యోతి లబ్ధిదారుల సంతోషాలు ○కాంగ్రెస్ జిల్లా నాయకులు, దాసరి శ్రీను

**తుంగతుర్తి జనవరి 14 (జనంసాక్షి) :** పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోటే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను అన్నారు, గురువారం తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత పథకం ప్రారంభించి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గృహ జ్యోతి లబ్ధి దారులకు వారి పేర్లతో వ్యక్తిగతంగా గృహ జ్యోతి పథకం లేఖలను లబ్ధిదారులకు టీజీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది,సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్ వార్డ్ మెంబర్ ల తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి మధ్యతరగతి కుటుంబాలకు, పేదలకు ఆర్థిక పరమైన వెసులుబాటు కలిగించిన ప్రజా ప్రభుత్వం.. రాష్ట్ర వ్యాప్తంగా 52,82,498 కుటుంబాలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఒక్క తూర్పుగూడెం గ్రామంలో గృహ జ్యోతి పథకం ద్వారా 250 మందికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరిందని తెలిపారు. మహిళ లకు ఉచిత బస్ సౌకర్యం ,500 కే సిలిండర్ , రేషన్ కార్డు,రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి,రుణ మాఫీ ముఖ్యమంత్రి సహాయనిది వంటి పథకాలు దేశం లోనే తెలంగాణ అదర్శమని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ హజారి శ్రీనివాస్,గుండగాని రమేష్,లింగంపల్లి హన్మంతు, కొమురెల్లి, గుండగాని మహేందర్, శ్రీకాంత్,క్రాంతి కుమార్, సంకినేని రమేష్,గుండ్ల మణికంఠ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు





# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

## అల్లందేవిచెర్వు పాఠశాల భవనానికి శంకుస్థాపన





**చౌటుప్పల్, జనవరి 14(జనం సాక్షి)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా, సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ గెలుపు కోసం ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో పాఠశాలలో కేవలం ఒకే గది ఉండటం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన, సౌజన్య రాజుగౌడ్ గెలిచిన నెల రోజుల్లోపు పాఠశాల భవన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ భవన నిర్మాణ పనులకు బుధవారం అయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేక పేదవారు అప్పులు చేసి మరీ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపించే దుస్థితి మారాలన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం నా వంతు సాయం చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ భవనం పూర్తయిన తర్వాత అల్లందేవిచెర్వుతో పాటు నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపాలని ఆయన కోరారు. ఇక్కడ మెరుగైన విద్య అందేలా సర్పంచ్, ఎంఈఓ బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ చెప్పిన సమయానికే పాఠశాల భవనం పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. అల్లం దేవిచెర్వు, నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామాల విద్యార్థులకు ఎంతగానో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగదిండ్ల అశోక్,సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ఉప్పల రమేష్ గౌడ్, కత్తుల వాసు, ముక్కర్ల కవిత స్వామి యాదవ్, కిరణ్, కట్కూరి భాస్కర్ గౌడ్, ఎలిజాల శీను,వివిధ పార్టీల నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి, సుర్వి సురేష్ గౌడ్, ఏర్పుల రాజేష్, గుండు జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ, సుర్వి కృష్ణవేణి, సుర్వి వినోద్ కుమార్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగ సందర్భంగా రక్తదాన శిబిరం

**నేరేడుచర్ల, జనవరి 14(జనంసాక్షి):**

స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా బుధవారం నాడు పాత నేరేడుచర్ల యూత్ వారి నాలుగవ రక్తదాన శిబిరనీలో 42 మంది రక్తదాతలు, తమ రక్తాన్ని తలసేమియా బాధిత పిల్లలకు ఇచ్చి సమాజం పట్ల తమకున్న బాధ్యతను మంచి మనసుతో నిర్వర్తించారని, ఆర్గ నైజార్ దేవిరెడ్డ నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు, క్యాంపుకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు మరియు ఎగ్స్ దాత, ఫ్లెక్సీ డిజైనర్ కుసుమ సాకేత్ రెడ్డి కి, పండ్ల దాత ఎం.అనిల్ కి మరియు ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్య వాదాలు తెలిపి, రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమయంలో న్యాయవాది గూడూరు శ్రీనివాస్, సంకల మద్ది సత్యనారాయణరెడ్డి, కొణతం నాగిరెడ్డి, యారవ సురేష్, సపావత్ రాము, కాల్వ సైదులు, మాశెట్టి మోహన్ రావు, క్యాంపు ఆర్గనైజింగ్ టీం ఎడవల్లి సైదిరెడ్డి , కుసుమ సాకేత్ రెడ్డి, ఎం.అనిల్, దారోజు భరత్, చిలకరాజు రాము, డీకొండ కార్తీక్, పొలిశెట్టి గోపి, కొణతం కిరణ్ రెడ్డి, ఆవుల సందీప్ పాల్గొనగా ఎడవల్లి రాకేష్ రెడ్డి, వెన్నం సురేష్, ఆవుల గోపి ఉండగా , క్యాంపు ని సందర్శించిన వారిలో నూకల సందీప్ రెడ్డి, తాళ్ళ నరేందర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారద మోహన్ రెడ్డి,చింతకుంట్ల రాజేష్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, ఎడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి రవిందర్ రెడ్డి, వాస కరుణాకర్, సతీష్ మరియు సంకల్ప ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.



## మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

**భువనగిరి, జనవరి 14(జనంసాక్షి)**

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా )పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ ఉదయగిరి శ్రీనివాస్ మాజీ ఐలు జిల్లా నాయకులు, అమరవీరుల జ్ఞాపకార్థంగా బహార్ పేటలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ మహిళలపై అనేకదాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకుప్రతీకంగా నిలిచే సంక్రాంతి పండగ అని, ముగ్గులు వేయడంలో మహిళల యొక్క సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు హత్యలు ఎక్కువయ్యాయని పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి చట్టాలను ఆ చట్టాలను పటిష్టం చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళుతున్న తరుణంలోమనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేయాలనీ మనువాదం మహిళల హక్కులను అనిచివేస్తుందని ఆ మనువాదాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలుగా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యురాలు గద్దె లత, జిల్లా కమిటీ సభ్యురాలు, పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి, పట్టణ కోశాధికారిగంధ మల్ల బాలమణి, ఎన్ పి ఆర్ డి కొత్త లలిత, దండు స్వరూప, కార్యక్రమం అనంతరం పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రధానోత్సవం చేయడంజరిగింది. మొదటి బహుమతి బండారుకవిత, రెండవ బహుమతి ఆడపు చందన, మూడవ బహుమతి సాద్విక, ఈ కార్యక్రమంలో బండారు యాదమ్మ, బట్టుపల్లి జయశ్రీ, శ్యామల, అంజలి సునీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ముఖ ద్వారాల నిర్మాణానికి శంకుస్థాపన

**నేరేడుచర్ల జనవరి 14 (జనంసాక్షి)**



నేరేడుచర్లలో శ్రీ కోదండ రామాలయం, శ్రీ విజయ దుర్గ ఆలయాల ముఖ ద్వారాల నిర్మాణానికి మండలంలోని కల్లూరు గ్రామ సర్పంచ్ చలసాని శ్రీనివాసరావు మంజుల కుమారుడు ఆడ్రాయిట్ సొల్యూషన్స్ అధినేత చలసాని రాజీవ్ 6 లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా బుధవారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి,శ్రీ కోదండ రామాలయం ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి,మేడారం సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు,వల్లపు రెడ్డి, పేర్వాల రంగారెడ్డి, నీల రామ్మూర్తి, కుంకు శ్రీనివాసరావు, తుమ్మలూరు సైదిరెడ్డి, కుంకు చిన్నయ్య, కోనేరు బుజ్జిబాబు, కుంకు మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

సంక్రాతి పండుగ సందర్భంగా కొండమల్లేపల్లి మండల పరిది లోని చింతకుంట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు సర్పంచ్ కావటి వెంకటేష్ ఆధ్వర్యంలో స్నేహ పూర్వకంగా ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీల సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు యువకులు పోటీలలో భారీగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతగా ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ వ్యవ హరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ. 2016 సర్పంచ్ కావటి వెంకటేష్, రెండవ బహుమతి రూ. 1516 ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, మహిళలకు క్యారీ బ్యాగ్స్ పంది ముత్యాలమ్మ వార్డ్ సభ్యురాలు రూ. 2000 తృతీయ బహుమతి పంది శ్రీను, టెంట్ సామాగ్రి కలగొని రమేష్, 3వ వార్డ్ సభ్యులు ముగ్గుల పోటీలకు దాతలు సహకరించారు. ఈ కార్యక్రమంలో బుక్ కీపర్ నాగమణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

## ఏఎస్ రావు సైన్స్ టాలెంట్ టెస్టులో జయ విద్యార్థుల ప్రతిభ




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏఎస్ రావు 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ టెస్టు ఫైనల్ లెవెల్ లో తమ పాఠశాల విద్యార్థులు 9వ, 10వ తరగతి కేటగిరీలలో మొదటి ర్యాంక్ సాధించడంతో పాటు 14 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ ఒలింపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ లెవెల్ లో 10వ తరగతి నుండి వైష్ణవి, 9వ తరగతి నుండి వై.వీక్షణ 100 పర్సంటైల్ సాధించి మొదటి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.9వ తరగతిలో 21 ర్యాంకులు ప్రకటించగా అందులో ఆరుగురు జయ స్కూల్ విద్యార్థులు, 10వ తరగతిలో 20 ర్యాంకులు ప్రకటించగా 8మంది జయ స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించారని అన్నారు. 9వ తరగతిలో రాష్ట్రస్థాయిలో వీక్షణ 1వ ర్యాంక్, వి.జయసూర్య 9వ ర్యాంక్, బి.సాయిచరణ్ 12వ ర్యాంక్, పి.వైశాలి 12వ ర్యాంక్, ఏ.లిఖిత రేణు 17వ ర్యాంక్, వి.గౌతమ్ 19వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.10వ తరగతి నుండి రాష్ట్రస్థాయిలో వి.వైష్ణవి 1వ ర్యాంక్, డి.రిత్విక 6వ ర్యాంక్, ఆర్.రోమ్యానంద్ 10వ ర్యాంక్, కె.దేవిప్రియ 12వ ర్యాంక్, సిహెచ్. నందవర్ధన్ రెడ్డి 14వ ర్యాంక్, డి.శ్రీహర్ష 15వ ర్యాంక్, బి.ప్రసన్న 17వ ర్యాంక్, ఎం.ఆరాధ్య 17వ ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు.మొత్తం 41 ర్యాంకులలో 14 మంది జయ స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని అన్నారు.ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కల్యాణం



**హాలియా, జనవరి 14 జనంసాక్షి :** స్థానిక రామాలయంలో గోదాదేవి కల్యాణం ఆలయ అర్చకుడు వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కట్టిళ్లు వీక్షించారు. వేద మంత్రోచ్చారణ, మేళతాళ ధ్వనులతో ఆలయం మారుమ్రోగింది. గోదాదేవి కల్యాణం హిందూ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగి ఉంటుంది. పౌరాణికంగా గోదాదేవి అనగా నదీ తత్వ స్వరూపిణి. భూమిపై జీవనానికి ఆధారమైన నీటి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతకు గోదాదేవి ప్రతీకగా భావిస్తారు. అదే కారణంగా గోదాదేవి కల్యాణాన్ని శ్రీరామునితో జరిపే సంప్రదాయం ఆలయాల్లో కొనసాగుతోంది. ఉత్సవంలో భాగంగా ఆద్యంతం సర్వత్రా శ్రీవారి కృప, ధన ధాన్య సమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జేబీ విల్లాస్ లో భక్తిశ్రద్ధలతో ఘనంగా భోగి వేడుకలు



**కొండమల్లేపల్లి, జనవరి 14 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జేబి విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి మంటల కార్యక్రమాలను చేపట్టారు. భోగి పండుగ వేడుకలకు సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ భోగి మంటలు జీవిత పరమార్థాన్ని వివరిస్తాయని వైఫల్యాలు, కష్టనష్టాలు, సమస్యల చీకట్లను, అవకాశాలు, ఆశయాలు, ఆత్మస్థైర్యం అనే వెలుగుతో తరిమేసిన భోగి మంటలు అందరి జీవితాలను ఆనందమయం చేయాలని కోరుకుంటూ ప్రతి ఇంటా భోగిపళ్ళ వేడుక చిన్నారుల చిరునవ్వులతో సంతోషం పంచుతుందని ప్రజలందరికి భోగి శుభాకాంక్షలు తెలుపుతూ భోగ భాగ్యాలను అందించే పండుగ భోగి అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడానికి మకర సంక్రమణాన్ని సంక్రాంతినని పిలుస్తారని ఇలాంటి పండుగను ఆత్మీయంగా ప్రజలందరితో కలిసి జరుపుకోవడం సంతోషదాయమన్నారు. సంస్కృతి సాంప్రదాయ పద్ధతిని కొనసాగించే విధంగా సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఎన్నో ఏండ్ల నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. రైతులు సుఖ సంతోషాలతో ఉండి చీకటి నుంచి వెలుగు నింపేలా మకర సంక్రాంతిలోని చెడును ప్రారదోలి వెలుగువచ్చే విధంగా దేశంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం భోగి మంటల్లో చిన్నారులు ఆనందోత్సవంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో జేబి విల్లాస్ కుటుంబాలు, మహిళలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

# పట్టణంలో ఘనంగా భోగి వేడుకలు



హుజూర్ నగర్, (జనంసాక్షి): పట్టణంలోని లక్కవరం రోడ్డులోని ఆర్ డి గణేష్ యూత్ ఆధ్వర్యంలో స్థానికులు, రైతులు తెల్లవారుజామున తమ గల్లీలో కట్టెలను పేర్చి, ఇంట్లోని పాత వస్తువులను వేసి భోగి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఆనందంతో భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులపాటు జరిగే పండుగను ఎంతో ఉత్సాహంతో స్థానికులు, రైతులు భోగి మంట వేసుకొని అందరూ చుట్టూ తిరుగుతూ సంక్రాంతి పాటలతో పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులతో ఇలా ఈ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానికులు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

# సిరిపురంలో ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం



**రామన్నపేట, జనవరి 14 (జనంసాక్షి):** మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ రాముల వారి ఆలయంలో ధనుర్మాసం భోగి సందర్భంగా బుధవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారికి గోషిక సంధ్య సత్యనారాయణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. వివిధ రకాల ఫలపుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముడుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేష్, పగుడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్చన, కట్ట భానుశ్రీ, గాదె యాదయ్య, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- ○ జనవరి 17వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలి
- ○ జనవరి 23, 24 తేదీల్లో హైదరాబాదులో శిక్షణా తరగతులు
- ○ టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి



**కొండమల్లేపల్లి, జనవరి 14 (జనంసాక్షి):** ఈనెల 23, 24వ తేదీల్లో హైదరాబాదులోని నాంపల్లిలో మీడియా అకాడమీ ఆడిటోరియంలో జరగనున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులను జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని టియుడబ్ల్యూజెఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. శిక్షణ తరగతులను దృష్టిలో ఉంచుకొని బుధవారం నాడు జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించిన అనంతరం చిట్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ మీడియా అకాడమీ, టీయూడబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు సంబంధించి ఆసక్తి ఉన్న జర్నలిస్టులు ఈనెల 17వ తేదీలోగా టియుడబ్ల్యూజె జిల్లా కమిటీకి తమ పేర్లను అందజేయాలని తెలిపారు. జర్నలిజంలో వృత్తిపరంగా ఎంతో నైపుణ్యం కోసం అందజేస్తున్న ఈ శిక్షణ జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తూనే వృత్తిపరంగా మెలకువలు నేర్పించడం కోసం శిక్షణ తరగతులు ఏర్పాటుచేసిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డుతో పాటు ఇంటి స్థలం, ఇల్లు, హెల్త్ కార్డులు అందించడం కోసం టియుడబ్ల్యూజే జిల్లా కమిటీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు దోటి శ్రీనివాస్, పులిమామిడి మహేందర్ రెడ్డి, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యేళ్ల బయన్న, మెండె వెంకన్న, పోకల కరుణాకర్ చెరుపల్లి శ్రీనివాస్, మిరియాల ప్రకాష్, అమరోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం

**నేరేడుచర్ల జనవరి 14 (జనంసాక్షి)** ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోదా రంగనాయకల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ, నరసింహల ఆధ్వర్యంలో ఊరేగింపుగా మంగళ సూత్రాలను మెట్టెలను నల్లపూసల గొలుసును ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి,ఆలయంలోని ఉత్సవమూర్తులను పూలమాలలతో పట్టుబట్టలతో ప్రత్యేకంగా అలంకరించి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ మంటపంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై దేవతామూర్తులను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా బెల్లం జీలకర్ర పెట్టి, మధుపర్కం సమర్పించి కళ్యాణ తంతు నిర్వహించారు, అనంతరం యడవల్లి వెంకటరెడ్డివిజిత దంపతుల విరాళంతో అన్న ప్రసాద వితరణ చేశారు, ఆలయ ఆవరణ మొత్తం భక్తజన సందోహంతో నిండిపోయింది, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి తాటికొండ వెంకటరెడ్డి పొనుగోటి జంగారావు, జెట్టి వెంకన్న గొళ్లసుధాకర్, రాగిరెడ్డి గోపాల్, మురారిశెట్టి రమేష్, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, మా శెట్టి సైదయ్య, కత్తి సుధాకర్ రెడ్డి, తడకమల్ల పరమేశం, వీరు వెల్లి వెంకటేశ్వరరావు, కుక్కడపు వెంకటేశ్వర్లు, ముక్కపాటి శ్రీను, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జనంసాక్షి



## వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం రద్దు చేయాలని దంతూరులో నిరసన

**భూదాన్ పోచంపల్లి, జనవరి 14 (జనంసాక్షి):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ డిమాండ్ చేశారు. దంతూరు గ్రామంలో గ్రామస్తులతో కలిసి పథకం బిల్లుల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ ఈ పథకం వల్ల వ్యవసాయ కూలీలు, రైతులు, సామాన్య ప్రజలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పోతగల్ల నర్సింహా, కొత్త బాబు యాదవ్, పందుల సత్తయ్య, గంగదారి రాములు, కొత్త సత్తయ్య, గోదాసు యాదయ్య, కమ్మలపల్లి బుచ్చయ్య, గంగదారి లింగస్వామి, పాక నర్సింహా, ఉడుతల భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపే పత్రాల పంపిణీ..

**నాంపల్లి మండలం (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ ప్రజలకు ఆరు పథకాలలో భాగం అయిన తెలంగాణ విద్యుత్ గృహ జ్యోతి పథకంలో ఉచితంగా 200 యూనిట్లు వాడుకున్న లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేసే పత్రాని మండల కేంద్రం అయిన నాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారుల ఇంటికి వెల్లి అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది , శంకర్ గారు ఆర్టిఫిషియన్ గ్రేడ్ 2 అధికారి మరియు శ్రీ రాఘవేంద్ర చారి జేఎల్ఎం బెల్ది పాండు తదితరులు పాల్గొనారు.

## ప్రధానమంత్రి సంసాద్ క్రీడా మహోత్సవం పోస్టర్ విడుదల చేసిన దాచేపల్లి..

**నాంపల్లి మండలం (జనంసాక్షి)**
భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్న పిలుపుమేరకు ఈరోజు నాంపల్లి మండల బిజెపి అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా గారి ,ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేసి అనంతరం మండల కేంద్రంలోనీ, వివిధ గ్రామాల క్రీడాకారుల నుంచి కబడ్డీ టీం లను నమోదు చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈనెల 18 నుండి మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నాంపల్లి వ్యవసాయ మార్కెట్ లో జరుగుతాయి అని యువకులు ఎక్కువ టీం రావాలని పిలుపు నిచ్చారు. క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదపాడు తాయని 17 సాయంత్రం 5 గంటల వరకు టీంలు నమోదు చేసుకోవాలన్నారు ఆతరువాత డ్రా తీయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి పొలాగోని శ్రీకాంత్, పంగ ఈశ్వర్, కామిశెట్టి శ్రీను, మరుపాకుల శివ,వల్లపు కోటేష్, నాంపల్లి శివ,పొలగోనినాగరాజు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## సంప్రదాయాలను భావితరాలకు అందించాలి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

### టేకులగూడెంలో సంక్రాంతి క్రీడలు



**కారేపల్లి, జనవరి14(జనంసాక్షి) :**
సాంస్కృతి, సంప్రదాయలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు అన్నారు. కారేపల్లి మండలం టేకులగూడెంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, పీవైఎల్, పీవోడబ్ల్యు, పీడీఎస్యు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రికెట్, వాలీబాల్ తో పాటు పలు రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.ఈసంధర్బంగా సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గుమ్మడి నర్సయ్య, పోటు రంగారావులు మాట్లాడుతూ తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి, కోయ్యల శ్రీను, బాలు, పఅద్వి, రాకేష్, మోహన్‌రావు, సక్రు, వేములపల్లి వీరన్న, అనసూర్య, రంగ్య, మొగిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు శ్వేత రవీందర్ రెడ్డి

**నాంపల్లి మండలం (జనంసాక్షి)**



సామాజిక సమైక్యతకు, జీవన సంస్కృతికి ప్రతిబింబమైన సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, దక్షిణాయణాన్ని ముగించుకొని ఉత్తరాయణం లోకి సూర్యుడు ప్రవేశిస్తూ కాలంలో తీసుకువచ్చే మార్పులకు అనుగుణంగా మన జీవితాలలో పాత ఆలోచనలు తుడిచేసి కొంగోత్త ఆలోచనలతో ముందుకు వెళ్తు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుతూ నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి గారు తెలుగు ప్రజలకు బోగి,మకర సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో గోదా రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం

**గరిడేపల్లి, జనవరి 14 (జనంసాక్షి):**



గరిడేపల్లి మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో బుధవారం గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.కళ్యాణంలో భాగంగా గణపతి పూజ పుణ్యావచనం రక్షాబంధనం, సుముహూర్తం ,మాంగల్య ధారణ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరామాలయం చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, బండ నర్సిరెడ్డి మాధవి, సోమేశ్వర్ పుష్ప, పూజారులు శ్రీనివాసాచార్యులు, బద్రీనాథ్ ఆచార్యులు, రాజనాచార్యులు గోదాదేవి ఉత్సవ కమిటీ మహిళ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మెహార్ నగర్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

### ○ఆకట్టుకున్న మహిళల ముగ్గుల పోటీ ○విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య

**భూదాన్ పోచంపల్లి, జనవరి 14 (జనం సాక్షి):**



మండలంలోని మెహర్ నగర్ గ్రామపంచాయతీలో బుధవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సిలివేరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహిళల ముగ్గుల పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు రంగురంగుల రంగవల్లులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.3016, ద్వితీయ బహుమతి రూ.2516, తృతీయ బహుమతి రూ.2016, చతుర్ధి బహుమతి రూ.1516, పంచమ బహుమతి రూ.1016లను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేసారం పూజిత సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు చెక్క అశోక్, రాసునూరి సువర్ణ శ్రీనివాస్, రాసునూరి రేణుక, లింగస్వామి, కళ్లెం సాయులు, గ్రామ సెక్రటరీ యాదగిరి, అంగన్వాడీ టీచర్ బోర్ పద్మ, ఆశా వర్కర్ కదారి కవిత, వీబీకే రాసునూరి అండాలు, నాయకులు సిరిపంగి మహేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.





# అనాథ శవానికి అంత్యక్రియలు



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఇటీవల ఖమ్మం జిఆర్‌పి పోలీస్ స్టేషన్ పరిధి లోని ఖమ్మం రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫారం మీద యాచక మహిళ మృతి చెందింది. మృతురాలి వద్ద 10 సంవత్సరాల బాలుడు ఉన్నాడు. ఆ బాలుడిని విచారించిన పోలీసులు మృతురాలి పేరు మోతే లక్ష్మి, భర్త పేరు లక్ష్మణ్, కుమారుడి పేరు కిట్టు, మాది సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన వారము అని ఆ బాలుడు చెప్పాడు. జిఆర్పి పోలీస్లు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించుట కొరకు ఖమ్మం జిఆర్పి పోలీస్ ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలం వద్దకు చేరుకున్న అన్నం ఫౌండేషన్ పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని మార్చురికి తరలించడం జరిగినది. మృతదేహం వద్ద ఉన్న బాలుడిని చైల్డ్ లైన్ వారికి అప్పగించిన రైల్వే పోలీస్ లు నేటి వరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ యాచక మృతదేహం గా భావించిన ఖమ్మం జిఆర్పి పోలీస్ మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీ నుండి పోలీసుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సాంప్రదాయబద్ధంగా అన్నం ఫౌండేషన్ లో ఉన్నటువంటి ఏ దిక్కులేని దివ్యాంగుల సమక్షంలో నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేశారు. రైల్వే పోలీస్ తమ కుమారుడిని చైల్డ్ లైన్ ఆధీనం నుండి చైల్డ్ లైన్ సిబ్బంది సమక్షంలో పిలిపించి కుమారుడితో తలకొరివి పెట్టించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ క్యాలెండర్ ఆవిష్కరణ

**టేకులపల్లి, జనవరి 14 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ క్యాలెండర్ ను టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు బుధవారం ఆవిష్కరించారు. టేకులపల్లి మండలంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య, నోముల భాస్కరాచారి, ధర్మపురి శ్రీనివాసచారి, అన్నారపు వెంకటేశ్వర్లు, కటుకోజ్వాల సురేష్ , ఆకారపు స్వప్న, ఉరిమెళ్ళ యాదాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, గుంతోజు కృష్ణ , పంతంగి శ్రీను, అక్కినపల్లి యాకంబ్రచారి,గద్దోజు రమేష్, మోత్కూరి రామాచారి, చిట్టోజు శేఖర్, ఉరిమెళ్ళ భరత్ కృష్ణ పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన ఎస్సై

**కారేపల్లి, జనవరి14(జనంసాక్షి) :**
సెల్ ఫోన్ పోయి ఆశలు వదులుకున్న తరుణంలో ఆఫోన్ ను పోలీసులు రివకరీ బుధవారం అప్పగించారు. కారేపల్లి మండలం బక్కలతండాకు చెందిన బానోత్ వెంకటేష్ రెండేళ్ల క్రితం తన ఒప్పో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు తో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా లో ఫోన్ ట్రేస్ చేసి రికవరీ చేసినట్లు ఎస్సై బైరు గోపి తెలిపారు. టెక్నాలజీ వినియోగించి పోన్ రికవరీలో మహిళా కానిస్టేబుల్ భానుశ్రీ కీలక భూమిక పోషించినట్లు ఎస్ఐ తెలిపారు. సెల్ పోగొట్టుకున్న బానోత్ వెంకటేశ్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## బాధితులకు బీఆర్ఎస్ నాయకులు పరామర్శ



**కారేపల్లి, జనవరి14 (జనంసాక్షి) :**
కారేపల్లి మండలం మంగళతండాకు బీఆర్ఎస్ నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్ నాయనమ్మ అనసూర్య ఇటీవల మృతి చెందింది. బుధవారం జరిగిన ఆనసూర్య సంస్మరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్, మలిదశ ఉద్యకారులు సోమందుల నాగరాజు హాజరై మృతిరాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బర్మావత్ కోటి తదితరులు ఉన్నారు.

### భోగి మంటలతో సంక్రాంతికి

# స్వాగతం పలికిన ప్రజలు



**గరిడేపల్లి, జనవరి 14 (జనం సాక్షి):**
భోగిమంటలు వేసి సంక్రాంతికి ప్రజలు స్వాగతం పలికారు. బుధవారం మండలంలో ప్రజలందరు కూడా భోగి సంక్రాంతికి స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు. అందరు పాటలు పాడుతూ చప్పట్లు వేస్తూ భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆనందంగా గడిపారు.



# పల్లెలో సందడిగా గ్రామీణ క్రీడలు

## బోగిమంటలతో యువత కేరింతలు

**కారేపల్లి, జనవరి14(జనంసాక్షి) :**
సంక్రాంతి సందర్భంగా పల్లెలో గ్రామీణ క్రీడలు సందడింగా సాగాయి. కారేపల్లి మండలం ఎర్రబోడు, వెంకిట్యాతండా, టేకులగూడెంలో స్త్రీ, పురుషులకు వివిధ పోటీలను నిర్వహించారు. తాడులాగుడు పోటీలు అలరించాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు తమ గ్రామాలల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు తన తల్లిదండ్రులు జ్ఞాపకార్ధం ఎర్రబోడులో గ్రామీణ క్రీడలు, డాన్స్, ముగ్గుల పోటీలను నిర్వహించారు. వెంకిట్యాతండాలో సర్పంచ్ బానోత్ భూలి, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ ఆధ్వర్యంలో యువకులకు వాలిబాల్, తాడులాగుడు పోటీలను నిర్వహించారు. టేకులగూడెంలో సర్పంచ్ గుమ్మడి సందీఫ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య చేతుల మీదిగా బహుమతులు అందజేశారు.

**బోగిమంటలతో యువత కేరింతలు**
బోగి పండుగను పురష్కరించుకోని బుధవారం తెల్లవారుజామున గ్రామాల్లో బోగి మంటలు వేసి దాని చుట్టు తిరుగుతూ నృత్యా చేశారు. విశ్వనాధపల్లిలో సహకుటుంబ సమేత వాట్సప్ గ్రూపు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామీణ క్రీడలతో అలరిస్తున్నారు. 20 కుటుంబాల వారు ఒక్క దగ్గర చేరి పండుగను జరుపుకోవటంతో వారిని గ్రామస్తులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## భూభారతి రిజిస్ట్రేషన్‌లలో అవకతవకలు ఒకరిపై కేసు నమోదు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 14 (జనంసాక్షి):**
భూభారతి రిజిస్ట్రేషన్‌లలో జరిగిన అవకతవకలపై జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న తనిఖీల్లో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలంలో ఒక కేసు నమోదు అయింది. మండలంలోని మీసేవ సీఏస్సీలకు చెందిన ఒక వ్యక్తిపై తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేయగా, ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేశారు. మండల వ్యాప్తంగా జరిగిన మొత్తం 8 రిజిస్ట్రేషన్‌లలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీని ఎగవేసినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అవకతవకల కారణంగా రూ. 12,92,428 మేర ప్రభుత్వ సొమ్ము రికార్డుల ప్రకారం దుర్వినియోగం జరిగినట్లు వెల్లడించారు. తరుణ్ అనే వ్యక్తిపై తహసిల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

# గుండె జబ్బు బాధితుడికి రూ.54 వేల ఆర్థిక సాయం



**హాలియా, జనవరి 14 జనం సాక్షి:**
గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తికి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉడుతూరు సందీప్ రెడ్డి రూ. 54 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మేరకు బుధవారం కొత్తపల్లి గ్రామంలో గుండె జబ్బు బాధితుడు తుమ్మ కోటేష్ కు ఎన్నారై సందీప్ రెడ్డి తరపున తండ్రి ఉడుతూరు కోటిరెడ్డి రూ. 54 వేల రూపాయల చెక్కును అందజేశారు. కోటేష్ గత కొన్ని నెలలుగా గుండె జబ్బు బారినపడి అస్వస్థకు గురయ్యారు. ఎన్ఆర్ఐ సందీప్ రెడ్డి గ్రామంలో బాధితుడు కొటేష్ ను గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలోకలిసిన సమయంలో ఆర్థిక సహాయంతో ఆదుకుంటానని హామీ ఇచ్చారు. నెలరోజుల సమయంలోనే ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బాధితుడు కోటేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన తనకు గుండె జబ్బు ఆపరేషన్ కోసం దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రఘుపతి రెడ్డి, ఉడుతూరు భాస్కర్ రెడ్డి, రామాంజ రెడ్డి, చెన్ను వెంకట్ రెడ్డి గోవిందరెడ్డి, సురేష్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### అనుముల మండలంలో ఉత్సాహంగా

# సంక్రాంతి సంబరాలు

హాలియా, జనవరి 14 జనం సాక్షి:
మండలవ్యాప్తంగా సంక్రాంతి పండుగ సంబరాలు బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భోగి మంటలు వెలిగించంతో చిన్నారులు పాటలు పాడుతూ, ఇంటి ముందు వివిధ రకాల ముగ్గులతో పండుగకు స్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.తరువాత పాలు పొంగిస్తూ, కొత్త బియ్యంతో పాయసం తయారు చేసి దేవుళ్లకు నైవేద్యం సమర్పించారు. స్థానిక రామాలయంలో గోదాదేవి కళ్యాణ ఉత్సవానికి భక్తులు అధికంగా హాజరై స్వామివారి సేవలు దర్శించారు.పండుగ సందర్భంగా చిన్నారులు పతంగులతో గాలిపటాలు ఎగరవేసి ఆనందించారు. సాయంత్రం పిల్లలకు భోగి పండ్లు పోసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పండుగ సందడి, పతంగుల రంగులు, ముగ్గుల అందాలు సంక్రాంతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ఘనంగా చింతకాని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో గోదాదేవి కళ్యాణం

**చింతకాని, జనవరి 14(జనంసాక్షి)**



చింతకాని మండల కేంద్రంలో గల ప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో గోదాదేవి కళ్యాణోత్సవాన్ని బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అలంకరణ సేవలు శాస్త్రోక్తంగా కొనసాగాయి.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోదాదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని విశేష పుష్పాలంకరణతో ముస్తాబు చేయగా, భక్తులు అక్షింతలు తీసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి భక్తిభావంతో కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో అలరారింది. కళ్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, సేవకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గోదాదేవి కళ్యాణోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం వెల్లివిరిసిందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యనిర్వాహణ అధికారి చుందూరి రామకోటేశ్వరరావు, ఆలయ పూజారి ఫణిహారం శ్రీనివాసచార్యులు, ఆలయ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు,జూనియర్ అసిస్టెంట్ సిద్దేల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### భవాని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో

# సంక్రాంతి పండగ సందర్భంగా సేవా కార్యక్రమాలు

**ఖమ్మం, జనవరి 14 (జనంసాక్షి):**



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ నందు భవాని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెం. 146/2025) ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని చిన్న పిల్లలు ల వయోవృద్ధుల కోసం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు పతంగులు పంపిణీ చేయగా, వయోవృద్ధులకు పండ్లు అందజేశారు.పండగ ఆనందాన్ని అందరితో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సొసైటీ నిర్వాహకులు తెలిపారు. పిల్లల ముఖాల్లో ఆనందం చూడటం తమకు సంతృప్తినిచ్చిందని, వయోవృద్ధులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించిచామని,మొత్తం 30 మంది చిన్న పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొని పండగ ఆనందాన్ని ఆస్వాదించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని సొసైటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ రవికుమార్, ప్రెసిడెంట్ బిందు ప్రసాద్‌తో, కమిటీ సభ్యులు హోమ కార్తీక్, లలిత, భాగ్యలక్ష్మి, సాత్విక్, నాగరాజు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సామాజిక సేవకుడు డాక్టర్ రెడ్డి శ్రీనివాస్ రావుకు ఘన సన్మానం

**కల్లూరు జనవరి 14(జనం సాక్షి)**



ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చిన్నకోరుకొండి గ్రామము లో మలేషియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన రెడ్డి శ్రీనివాసరావును గ్రామ సర్పంచ్ బూదాటి గీతా నారపరెడ్డి, పుర ప్రముఖులు యువజన నాయకులు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు చేసిన పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలను సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గీతా నారపరెడ్డి , బూదాటి నారపరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సుబ్బారావు , పగడాల వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ రెడ్డి తిరుపతిరావు , మాజీ పిఎసిఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, రెడ్డి వెంకటేశ్వరరావు , మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తోట కనకారావు చినాల వెంకటేశ్వరరావు , తోటకూర శేషగిరిరావు ,వడ్లమూడి కృష్ణమూర్తి ఇంటి తిరుపతిరావు ఇంటి శ్రీనివాసరావు , మాదుల్లా రాములు , రిటైర్డ్ డి ఈ చిన్న పుల్ల దాస్ , కంభంపాటి రామారావు నామ శేషయ్య ఉప్పి నాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

**○ సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు కదలిరండి**

**○ సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా**

**టేకులపల్లి,జనవరి 14(జనంసాక్షి):**




హలో కామ్రేడ్ చలో ఖమ్మంకులో ఈనెల 18న సిపిఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభకు భద్రాద్రి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో వేలాదిగా కదిలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభకు వేలాదిగా కదిలి రావాలని, ఐదు లక్షల మందితో జరిగే ఈ సభకు మన అందరి కృషి ఉండాలని కోరారు. స్వతంత్ర ఉద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకార ణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఈ ప్రాంతం నుంచి భారీగా కదిలి రావాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి గుగులోతు రాంచందర్, అయిత శ్రీ రాములు గుగులోతు శ్రీను, లక్ష్మణ్,సోనీ,విజయలక్ష్మి,విజయ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథ స్వాముల కళ్యాణ మహోత్సవం

కల్లూరు జనవరి 14(జనం సాక్షి)



కల్లూరు మండలంలోని ప్రజలు భోగి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో బుధవారం జరుపుకున్నారు. సంకురాత్రి సంబరాల్లో భాగంగా భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు తమ ఇండ్ల సమీపంలో భోగి మంటలు వేశారు.కల్లూరు పట్టణంలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం పూజా కార్యక్రమాలలో భాగంగా ఆలయ అర్చకులు సౌమిత్రి రామాచార్యులు, చక్రవర్తుల రామానుజాచార్యులు పలువురు బ్రాహ్మణోత్తముల ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథ స్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా మేళ తాళాలతో అంగరంగ వైభవంగా నేత్రపర్వంగా జరిపించారు . కళ్యాణం మహోత్సవాన్ని తిలకించేందుకు వందలాదిమంది మహిళ భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కళ్యాణం అనంతరం దేవతామూర్తులను శేష వాహనంపై అలంకరించి ఆలయం చుట్టూ వైభవంగా ప్రదక్షణ ఊరేగింపు నిర్వహించారు . ఈ సందర్భంగా భక్తులు దాతలు అందించిన విరాళాలతో సుమారు 3,500 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో కల్లూరు ఆలయం మేనేజర్ సూర్య ప్రకాశరావు స్థానాచార్యులు సావిత్రి రఘునాథచార్యులు,, మహిళా భక్త బృందం సభ్యులు నా టెంకాయల, కస్తూరి, వెన్నం సరిత, దోసపాటిసంధ్యారాణి,పుచ్చలఉమాదేవి,కట్టాస్వరూపారాణి,,
సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దార రంగా, పుర ప్రముఖులు భక్తులు సిలివేరు కృష్ణారావు, బొల్లం రామారావు, , బొప్పన శ్రీనాథ్, బొడ్డు కృష్ణయ్య,కర్నాటి అప్పి రెడ్డి, స్వర్ణ వెంకటనారాయణ, పానగళ్ల సత్యనారాయణ, బొల్లం శంకర్ గౌడ్, చింతపల్లి శ్రీనివాసరావు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, డాక్టర్ లక్కినేని రఘు, దోసపాటి భాస్కరరావు, శ్రీనివాసరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, సిద్ధంశెట్టి మధుసూదన్. గుండపనేని వేణుగోపాలరావు, గౌరవరం పుల్లారావు, గౌరవరపు సత్యనారాయణ, కిషోర్., గుర్రం పూర్ణచంద్రరావు,చుండూరు నాగేంద్రబాబు, శ్రీనివాసరావు, జల్లా శ్రీనివాసరావు , మాధవరావు, చారు గుండ్ల మురళీకృష్ణ, రాజేంద్రప్రసాద్, జానకిరామశర్మ, పసుమర్తి రామకృష్ణారావు, మైలవరపు శ్యామ్, సొంటి రాంబాబు, చారు గుండ్ల నగేష్, దారా శ్రీనివాసరావు, రాయల సత్యనారాయణ, రాయల మురళి, మోటమర్రి ప్రభాకర్ రావు, బయ్యారపు అశోక్, నరేంద్ర, ఎమ్మెస్ యన్ చార్యులు , నల్లాని చక్రవర్తుల శ్రీనివాసచార్యులు, ఇమ్మడి చిన్న వీరభద్రరావు, తుమ్మలపూడిపెద్దపుల్లారావు, నాటంకాయల రవి, కొప్పరపు నరసింహారావు, గార్లపాటి శ్రీహరి, అంజిరెడ్డి, బొగ్గవరపు వెంకటేశ్వరరావు(చిన్న)తదితరులుపాల్గొన్నారు.

### రాజు వెడ్స్ రాంబాయి సినీ దర్శకులు కాంపాటి సాయిలుకు ఘన సన్మానం

**టేకులపల్లి,జనవరి 14(జనంసాక్షి):**



" రాజు వెడ్స్ రాంబాయి" ఒక స్వచ్ఛమైన పల్లెటూరి ప్రేమకథా చిత్రాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్ది వెండితెర పైకి ఎక్కించిన ఒక సాధారణమైన రైతు కుటుంబంలో జన్మించిన ఆ చిత్ర సినీ దర్శకుడు కాంపాటి సాయిలు( జగదీష్ )ను వారి స్వగృహమైన ఇల్లందు మండలం కోమరారం గ్రామంలో సంక్రాత్రి పండుగ సందర్భంగా పి వై ఎల్, పి డి ఎస్ యు బృందం కలిసి ఘనంగా సత్కరించి,శాలువాతో సన్మానించారు. రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో నాటి పల్లె అందాలను, పల్లెటూరి సంప్రదాయాలను, పల్లెల్లో స్వచ్ఛమైన ప్రేమానురాగాలను ఆకట్టుకునే విధంగా చిత్రీకరించడం, సంగీతంతో పాటు పాటలు ప్రతి ఒక్కరి హృదయాలను ఆకట్టుకునే విధంగా ఈ ప్రాంతం నుండి ఒక దర్శకుడిగా గొప్ప పేరు సాధించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్,పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ మండల కార్యదర్శి తోటకూరి సతీష్, సామాజిక యువ నాయకులు అంతోటి రాకేష్, ఎస్.కె. నదీమ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# ముగ్గుల పోటీలలో ప్రథమ విజేతగా నిలిచిన టి.రమ్యకు పదివేల రూపాయల బహుమతిని అందించిన పోత్నక్ ప్రమోద్ కుమార్ కార్యక్రమం లో పాల్గొన్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్








**భువనగిరి, జనవరి 14(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని 10,26 వార్డులకు సంబంధించిన మహిళ మణులందరికీ హౌసింగ్ బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మరియు భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతిగా టి.రమ్య పదివేల రూపాయలు రెండవ బహుమతిగా పూజిత 5000 రూపాయలు,మూడవ బహుమతిగాఆ.గీత 3500, 4 బహుమతిగా క్రితిక 3000 ఐదవ బహుమతిగా జి.కవిత 2500రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతులుగా యాదమ్మ, భానుశ్రీ, లిఖిత ముగ్గురికి మూడు వేల రూపాయలు చొప్పున కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి నరేష్ సౌజన్యం తో క్యాష్ ప్రైజ్ అందజేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 135 మంది మహిళ లు పాల్గొనగా 8 మందిని ప్రత్యేక బహుమతులుగా ఎంపిక చేసి మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతిగా ప్రతి ఒక్కరికి పండుగ సందర్భంగా చీరను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, దొనకొండ వనిత మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, కాంగ్రెస్ నాయకులు బింగి భిక్షపతి వార్డు అధ్యక్షులు అమానతుల్లా , శీలం క్రాంతి రెడ్డి, చెన్న శ్రీనివాస్ , హీరేకార్ శివ, చెన్న సందీప్ , నితిన్ భూపాల్ రెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి పండుగ సందర్భంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు సర్పంచ్ కావటి వెంకటేష్ ఆధ్వర్యంలో స్నేహపూర్వకంగా ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీల సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు యువకులు పోటీలలో భారీగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతగా ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ వ్యవహరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ. 2016 సర్పంచ్ కావటి వెంకటేష్, రెండవ బహుమతి రూ. 1516 ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, మహిళలకు క్యారీ బ్యాగ్స్ పంది ముత్యాలమ్మ వార్డ్ సభ్యురాలు రూ. 2000 తృతీయ బహుమతి పంది శ్రీను, టెంట్ సామాగ్రీ కలగొని రమేష్, 3వ వార్డ్ సభ్యులు ముగ్గుల పోటీలకు దాతలు సహకరించారు. ఈ కార్యక్రమంలో బుక్ కీపర్ నాగమణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**రామన్నపేట, జనవరి 14 (జనంసాక్షి):**
మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల క్రిష్ణ గౌడ్, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో రూ.140000 రూపాయలు మంజూరైన చెక్కులను బాధితులు ఎరుకల సుధాకర్, భీమగాని లింగస్వామి, బెక్కంటి యాదయ్య, తోర్పునూరి అచ్చయ్య లకు వార్డు సభ్యులు నీల అయిలయ్య, రేగులగడ్డ నరేష్, వేముల పాపులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలోని పేద ప్రజలకు పార్టీలకతీతంగా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల యాదయ్య, దశరథ, నీల నరసింహ, పిట్టల సత్తయ్య, దోనీతరబోయిన వెంకన్న, మెండే కొండలు, మెండే కృష్ణ, బత్తుల మల్లేశ్, నీల యాదయ్య, మద్దేగళ్ల రాములు, దాసరి మల్లేశ్, బత్తుల రమేష్, కొమ్ము నరసింహ, నాలికే నిరంజన్ యూత్ నాయకులు కలిమెర రాజు, టి నరేష్, మద్దెగళ్ళ వెంకన్న, బజ్జూరు సురేష్, బత్తుల వెంకన్న, ఉప్పలయ్య, కిట్టు, దేవేందర్, సాయి, మచ్చి, ప్రవీణ్, చింటు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల వరుస అరెస్టులను ఖండిస్తున్నాం సరిత నగేష్ మాజీ ఎంపీటీసీ నామాపురం



**మద్దిగూడ, జనవరి 14 (జనం సాక్షి)**
ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణాచారి, సుధీర్‌ల అక్రమ అరెస్టును నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ ఖండించారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. జర్నలిస్టులు ఏం క్రిమినల్స్ కాదు టెర్రరిస్టులు కాదు? వారిపట్ల ఎందుకు అంత కఠినంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని అడిగారు. వాళ్ల కుటుంబాలు మానసిక వేదనకు గురవుతాయి, పండుగ పూట అరెస్టులు సరికాదని అన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలంటూ నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ విజ్ఞప్తి చేశారు.పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని ముఫ్తీ అన్సార్ నోమాని అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తారా ఇరానీ చాయ్ అండ్ బేకర్స్ కేఫ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట పట్టణ ప్రజలకు ఇరానీ స్పెషల్ చాయ్ ని అందించేందుకు తార ఇరానీ చాయ్ అండ్ బేకర్స్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు.తార ఇరానీ చాయ్ అండ్ బేకర్స్ సీఈవో షేక్ హజార్ బాబా మాట్లాడుతూ తమ కేఫ్ నందు కుంకుమపువ్వు రుచితో ఇరాని చాయ్ అందుబాటులో ఉందన్నారు.టర్కీ, సౌదీ అరేబియాతో పాటు ఇతర దేశాలకు చెందిన ఇంపోర్టెడ్ చాక్లెట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.రంజాన్ మాసంలో ప్రత్యేకంగా స్పెషల్ హరీస్ లభిస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలు తమను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షేక్ మస్తాన్ వలి, షేక్ సయ్యద్ సాబ్, మాజీ కౌన్సిలర్ తాహెర్ పాషా, మన్సూర్ అల్లీ, కరాటే సయ్యద్, సైదా ఖాసీం, జానీభాయ్, సుధాకర్ రెడ్డి, సురేష్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు, ఐదు మేకల మృతి



**తుంగతుర్తి జనవరి 14 (జనంసాక్షి)**
అతివేగంతో నిర్లక్ష్యంగా కారు నడపడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యి ఐదు మేకలు మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ సమీప హైవేపై చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కంచం వీరన్న వ్యవసాయ క్షేత్రానికి మేకలను తోలుకొని వెళ్తున్నాడు అదే సమయంలో వరంగల్ నుండి మద్దిరాల నుంచి హైదరాబాదుకు వెళుతున్న కారు అతివేగంగా కొత్తగూడెం టోల్గేట్ సమీపంలో మేకలను ఢీకొట్టడంతో ఐదు మేకలు మృతిచెందగా మూడు మేకలకు గాయాలయ్యాయి మేకల కాపరి వీరన్న కు కాలు , చెయ్యి విరిగాయి తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. స్టేషన్ హౌస్ మాస్టర్ సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేటి తరం మన సంస్కృతి పండుగలను కాపాడుకోవాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
నేటి తరం మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో భోగి పండుగ సందర్భంగా భోగి మంటల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అందరి ఇళ్లల్లో శుభాలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురా రోగ్యాలతో ఉండాలని అన్నారు.సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు పూర గాయత్రి, గుడిపూడి వెంకటేశ్వరరావు, కందిమల్ల మధుసూదన్, పుట్ట వెంకన్న, బోనగిరి ప్రేమ్ కుమార్, శ్యామ్, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ

**౦లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**౦రాంరెడ్డి పల్లి సర్పంచ్ లపంగి నర్సింహా**



**మర్రిగూడ, జనవరి 14 (జనంసాక్షి)** పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ అని రాంరెడ్డి పల్లి సర్పంచ్ లపంగి నర్సింహా అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులైన ఐతగోని వెంకటేష్ 60,000రూ,సిరిసాల సుమన్ 44,000రూ, పొగాకు చిన్న సైదులు 60,000రూ, లపంగి సైదమ్మ 42000రూ.లకు బుధవారం గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని అన్నారు. పేద ప్రజలు ఇలాంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# మకర జ్యోతి సందర్భంగా మహా పడిపూజ

**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని శబరినగర్ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో మకర జ్యోతిని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున గణపతి హోమం, మూలవిరాట్ కు పంచామృతాలతొ అభిషేకం చేశారు కనకదుర్గ పూజ స్టోర్ వారు అందజేసిన 20 కేజీల కర్పూరంతో సాయంత్రం దివ్యజ్యోతిని ఆలయ కోశాధికారి బచ్చు శ్రీనివాస్ వెలిగించి భక్తులకు జ్యోతి దర్శనం కల్పించారు.ఈ సందర్బంగా ఆలయ ప్రాంతం స్వామి శరణం గోషతో మారుమోగింది.అనంతరం దేవాలయం వద్ద పురోహితులు సతీష్ అభిషేకం, దివ్యపాదునేత్తంబాడికి పూజలు నిర్వహించి పడి ముట్టించారు.భక్తులకు తీర్థప్రసాదం, అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు బచ్చు శ్రీనివాస్, సముద్రాల రామకృష్ణ, మారం సాయి వెంకటేశ్వర్ రావు, సంపత్, వెంకటరెడ్డి, విద్యాసాగర్, ఆలయ పూజారులు సతీష్ శర్మ, కోటి, గురుస్వాములు, రాచకొండ దేవయ్య, గోలి సుధాకర్,రంగు ముత్యంరాజు, వెంకటరమణ, పరమేష్, శ్రీశైలం, తన్నీర్ నరేందర్ స్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి స్పూర్తినిస్తాయి : సీఐ రాజశేఖర్

**షటిల్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్ జుట్టుకొండ యమునా గణేష్**

**పెన్ పహాడ్ జనవరి 14 (జనం సాక్షి) :**

క్రీడలు మానసిక ఉల్లాసానికి స్పూర్తినిస్తాయి అని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ అన్నారు బుధవారం మండలంలోని భక్తాళ్లపురం గ్రామంలో చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రతీ సవంత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు నిర్వహించగా స్థానిక సర్పంచ్ జుట్టుకొండ యమునా గణేష్తో కలిసి షటిల్ క్రీడాలను ప్రారంభించారు ఈ సందర్బంగా సీఐ రాజేశేఖర్ మాట్లాడుతూ క్రీడలు దేహ ధారుడ్యానికే కాదు మానసిక ప్రశాంతతకు ఉపయోగ పడతాయని అన్నారు యువత ఆటల్లో పాటల్లో ముందు ఉండాలని, కానీ నేటి యువత మత్తు పానీయాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును బుగ్గి పాలు చేసుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ వాడపల్లి నరసింహరావు, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, చైతన్య వేదిక కన్వీనర్ నెమ్మాది వేంకటేశ్వర్లు,ఎస్సై కస్తాల గోపి కృష్ణ, నెమ్మనీ వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ఉపేందర్,జుట్టుకొండ గణేష్, బుస్సా రామయ్య, క్రాంతి, గోపాల్ దాస్ శ్రీరాములు, నెమ్మాది కృష్ణ, ఇరుగు రమేష్, గంగారపూ శ్రీను,బుస్సా శరత్, నీలాల సాయి, మచ్చ సైదులు తదితరులు పాల్గొన్నారు...





# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కోలపూడి సూర్యమ్మ అకాల మృతి

**ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**

పట్టణంలోని 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలపూడి పెద్ద డేవిడ్ తల్లి కోలపూడి సూర్యము బుధవారం అకాల మృతి చెందారు. ఆమె పార్థివదేహానికి హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మూడు రంగుల జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ సూరమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ 14వ వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహాన్, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మల్సూర్ అలీ, గంగసాని ఎల్లారెడ్డి, తేజావత్ సైదులు నాయక్, మజీద్ మేస్త్రి, చిన్నం శీను, ముషం సత్యనారాయణ, దగ్గుపాటి బాబురావు, టైలర్ జానీ, అనీఫ్, ఖాదర్, తిలక్నగర్ పెద్ద మాలలు, మామిడి ఇమ్మానుయేలు, కోలపూడి ఏసురత్నం, కుడుతోట్టి ఇర్మియ, కోలపుడి రమేష్, అంద్రుపాల్, నగేష్, రాగి నిఖిల్, దీక్షిత్, సూర్య కుమార్, ప్రవీణ్, మంగయ్య, అనిల్, పేతురు, కళ్యాణ్, దాసు, వెంకటేశ్వర్లు, గోపి, వీరబాబు పాల్గొన్నారు.



# ఘనంగా గోదా శ్రీనివాసుని కళ్యాణం

సూర్యాపేట (జనంసాక్షి):

ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గోదాదేవి శ్రీనివాస కళ్యాణంను బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆభరణాలు, పుష్పమాలతో విశేషంగా అలంకరించి గోదాదేవి, శ్రీనివాస స్వామి వారికి వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కళ్యాణంను ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.






# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ

**సూర్యాపేట (జనంసాక్షి):**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్,మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తుందన్నారు.పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా, నిస్వార్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పలువురు నాయకులు ఆ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు,హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, మునుగోడు నియోజకవర్గ పీఓసీ శివారెడ్డి,సూర్యాపేట నియోజకవర్గం పీఓసీ శివసాయి, మిర్యాలగూడ నియోజకవర్గ పీఓసీ కోట్రా గోవర్ధన్,తుంగతుర్తి నియోజకవర్గం పీఓసీ అశోక్, నాయకులు ఎస్ కె. హుస్సేన్,సైదులు,పొగుల శ్రీను,రవికిషోర్, వెంకట్,లింగ స్వామి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వి నరసింహ

**చౌటుప్పల్. జనవరి 14 (జనంసాక్షి)**



మండలంలోని ధర్మాజీగూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని ధర్మోజి గూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పండుగ భోగభాగ్యాలు తీసుకురావాలని.. ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదర్శంగా నిలిచిన వట్టిపల్లి యువత..

**మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత..**



**మర్రిగూడ, జనవరి 14 (జనంసాక్షి):** మృతుడి కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ వట్టిపల్లి యువత ఆదర్శంగా నిలిచారు. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన, ఎడ్ల సురేష్ గత మూడు రోజుల క్రితం, అనారోగ్య సమస్యతో మరణించారు. మృతుడికి ఎనిమిది సంవత్సరాల కుమారుడు, భార్య, తల్లి ఉన్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న, గ్రామ యువత వారి కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు చెయ్యాలని, ఏకమైన శ్రీ రామలింగేశ్వర యువజన సంఘం (497/2014) ద్వారా యువత ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిరసవాడ రమేష్, ఉప్పు మహేష్, మామిడి శ్రీనివాస్, బత్తుల శంకర్, బొమ్మిడి జితేందర్, జాల రవి, సిరసవాడ రాంబాబు, మామిడి రవీందర్, మామిడి కమలాకర్, లెంకలపల్లి సురేష్, నీల రమేష్, కొంపల్లి నరేష్, నాగిల్ల సుమన్, గాధగొని శ్రీకాంత్, సిరికొండ సాయి, సిరికొండ మహేష్, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, వార్డు మెంబర్లు, మొగుతాల ముత్యాలు, లింగస్వామి, ఎడ్ల రవి, గ్రామస్తులు పోలె రామస్వామి, ఎడ్ల నర్సింహా, పల్లెటి మహేష్, పిల్లి వెంకటయ్య, పల్లయ్య, పల్లెటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.